# జనవాహిణి






ప్రచురణ : తెలంగాణ | సంపుటి :8 , | సంచిక : 102 | గురువారం 22 ఫిబ్రవరి 2023 | పేజీలు : 8 | వెల : 3/-


## ఎన్నికల్లో గెలిచేందుకు బీజేపీ ఏదైనా చేస్తుంది

### ఆమ్ ఆద్మీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్



చండీగఢ్ మేయర్ ఎన్నిక చెల్లదంటూ సుప్రీంకోర్టు ఇచ్చిన సంచలన తీర్పు నేపథ్యంలో బీజేపీపై ఆమ్ ఆద్మీ జాతీయ కన్వీనర్, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.

## ఢిల్లీలో మరోమారు ఉద్రిక్తత

- రైతుల చలో ఢిల్లీలో బాష్పవాయు ప్రయోగం
- చర్చలకు సిద్ధం అన్న కేంద్రమంత్రి అర్జున్ ముండా

# మేడారం జాతరు అద్భుతం





### ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన ప్రధాని మోడీ

ప్రపంచంలోనే అతిపెద్ద గిరిజన పండుగ, తెలంగాణ కుంభమేళగా పిలిచే మేడారం సమ్మక్క సారక్క జాతర నేటి నుంచి ప్రారంభం కానుంది. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ శు భాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. 'మేడారం జాతర.. గిరిజనుల అతిపెద్ద పండుగల్లో ఒకటి. ఈ జాతర భక్తి, సంప్రదాయం, సమాజ స్ఫూర్తిల గొప్ప కలయిక. మనం సమ్మక్క- సారక్కలకు ప్రణమిల్లుదాం. వారు అభివ్యక్తీకరించిన ఐక్యతా స్ఫూర్తిని, పరాక్రమాన్ని గుర్తు చేసుకుందాం. మన సాంస్కృతిక వారసత్వానికి చిరకాల స్ఫూర్తిగా నిలిచే ఈ సమ్మక్క-సారక్క మేడారం జాతర ప్రారంభోత్సవానికి శు భాకాంక్షలు' అంటూ ట్వీట్ చేశారు. ప్రస్తుతం ఈ ట్వీట్ వైరల్ అవుతోంది.

## కిషన్‌రెడ్డికి కోమటిరెడ్డి సవాల్

- ప్రభుత్వాన్ని పడగొడతారా
- టచ్ చేసి చూడండి తెలుస్తుంది
- భువనగిరికి 200 కోట్లు ఇవ్వలేని అసమర్థుడు
- గడ్కరీని కలసి ఆర్ఆర్ఆర్‌కు నిధులు అడిగాం
- రాష్ట్రం కోసం ప్రధాని మోడీని కూడా కలుస్తాం

# వందేండ్ల భవిష్యత్ కు ప్రణాళికలు







## వారం రోజుల్లో రూ.500లకే గ్యాస్ సిలిండర్

తెలంగాణ రాష్ట్ర వందేండ్ల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకొని ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. తెలంగాణను ప్రపంచంతో పోటీ పడేలా తీర్చిదిద్దుతామని అన్నారు. తమ ఫోకస్ అంతా అభివృద్ధిపైనే పెట్టామని అన్నారు. ఇందుకోసమే కేంద్ర మంత్రులతో భేటీ అయినట్టు చెప్పారు. రాష్ట్రంలో పెట్టబడులు పెట్టే వారికి ప్రభుత్వం పూర్తి స్థాయిలో రక్షణ కల్పిస్తుందని, పరిశ్రమల ఏర్పాటుకు అవసరమయ్యే సౌకర్యాలను కూడా కల్పిస్తుందని అన్నారు.



## లిక్కర్ కేసులో కవితకు మరోమారు నోటీసులు

హైదరాబాద్,ఫిబ్రవరి21ప్రజాసాక్షి

ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు సీబీఐ మరోసారి నోటీసులు జారీ చేసింది. ఫిబ్రవరి 28న విచారణకు హాజరుకావాలంటూ ఆ నోటీసుల్లో సీబీఐ పేర్కొంది.గతంలోని కవిత నుంచి వాంగ్మూలం రికార్డు చేయగా.. తాజాగా మరోసారి నోటీసులు జారీ చేయడం హాట్ టాపిక్‌గా మారింది. ఈ కేసుపై ఆరోపణలు ఎదుర్కొంటున్న ఆమ్ ఆద్మీ పార్టీ కీలక నేతలు పలువురు ఇప్పటికే జైలు శిక్ష అనుభవిస్తున్నారు.




## ఆరు గ్యారెంటీలపై అడుగు వేయండి

- లేకుంటే బిఆర్ఎస్‌కు పట్టిన గతే పడుతుంది
- వెయ్యి ఊడల మర్రిని నిర్లక్ష్యం చేసిన కెసిఆర్
- బిజెపి గెలిస్తేనే రాష్టానికి మోక్షం
- బిజెపి విజయ సంకల్ప యాత్రలో బండి సంజయ్

# గృహజ్యోతి, మహాలక్ష్మీ పథకాలను త్వరలో ప్రారంభిస్తాం



- త్వరలో ఫ్రీ కరెంట్, రూ.500కే గ్యాస్ సిలిండర్
- ఆటో డ్రైవర్లకు రూ. 12 వేలు ఇస్తాం
- ధరణి పోర్టల్ స్థానంలో త్వరలోనే కొత్త పోర్టల్
- ప్రభుత్వ భూములను కాజేసిన వారిపై కఠిన చర్యలు
- మంత్రి శ్రీధర్ బాబు కీలక విషయాలు వెల్లడి

## మహాలక్ష్మి కింద 2500 ఎప్పుడు ఇస్తారు

- ఆరుగ్యారెంటీలపై స్పష్టత ఇవ్వండి
- నిధులు ఎలా సమకూరుస్తారో ప్రజలకు చెప్పండి
- ఆర్టీసీ బస్సులో ఫ్రీ జర్నీతో జీవితాలు మారవు
- బిఆర్ఎస్ ఓడినా పెద్దగా నష్టం లేదు
- బిజెపి అధ్యక్షుడు కిషన్ రెడ్డి డిమాండ్



మొదటిపేజీ తరువాయి

# మేడారం జాతరు అద్భుతం

## ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన ప్రధాని మోడీ

ప్రపంచంలోనే అతిపెద్ద గిరిజన ండుగ, తెలంగాణ కుంభమేళగా పిలిచే డారం సమ్మక్క సారక్క జాతర నేటి ంచి ప్రారంభం కానుంది. ఈ ందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. 'మేడారం జాతర.. గిరిజనుల అతిపెద్ద పండుగల్లో ఒకటి. ఈ జాతర భక్తి, సంప్రదాయం, సమాజ స్ఫూర్తిల గొప్ప కలయిక. మనం సమ్మక్క-సారక్కలకు ప్రణమిల్లుదాం. వారు అభివ్యక్తీకరించిన ఐక్యతా స్ఫూర్తిని, పరాక్రమాన్ని గుర్తు చేసుకుందాం. మన సాంస్కృతిక వారసత్వానికి చిరకాల స్ఫూర్తిగా నిలిచే ఈ సమ్మక్క-సారక్క మేడారం జాతర ప్రారంభోత్సవానికి శుభాకాంక్షలు' అంటూ ట్వీట్ చేశారు. ప్రస్తుతం ఈ ట్వీట్ వైరల్ అవుతోంది. కాగా, తెలంగాణలో అతి పెద్ద మహా కుంభవేళగా భావించే మేడారం మహాజాతర రెండేళ్లకు ఒకసారి జరుగుతుంది. ఈ ఏడాది బుధవారంఈ మహాజాతర మొదలైంది. జాతర ప్రారంభం కానున్న నేపథ్యంలో భక్తులు ఇప్పటికే భారీ సంఖ్యలో అక్కడికి చేరుకున్నారు. ఇంకా పెద్ద ఎత్తున భక్తులు వస్తూనే ఉన్నారు. తెలంగాణతోపాటు ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, ఒడిశా తదితర రాష్ట్రాల నుంచి కూడా భక్తులు భారీగా మేడారం తరలి వస్తున్నారు. సమ్మక్క తనయుడు కన్నెపల్లిలో కొలువైన జంపన్న మంగళవారం రాత్రి 7.09 గంటలకు బయలుదేరి 8 గంటలకు వాగు ఒడ్డున ఉన్న గద్దెపైకి చేరుకున్నాడు. పూజారి పోలెబోయిన సత్యం కన్నెపల్లిలోని ఇంటిలో పూజా సామగ్రిని శుద్ధిచేసిన అనంతరం జంపన్న గద్దెకు అలుకుపూతలు నిర్వహించి ఆయన ప్రతిరూపమైన డాలు, కర్రకు ధూపదీప నైవేద్యాలు సమర్పించారు. గ్రామ మహిళలు ఊరు పొడవునా నీళ్లారబోస్తూ జంపన్నను సాగనంపారు. కన్నెపల్లిలోని సారలమ్మ గుడిలో మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు. సారలమ్మను కన్నెపల్లి నుంచి మేడారం గద్దెలపైకి తెచ్చే ప్రక్రియ ఇవాళ మొదలైంది. ఆదివాసీ సంప్రదాయం ప్రకారం సాయంత్రం ఆరు గంటలకు పూజలు నిర్వహిస్తారు. ఆదివాసీ పూజారులు, మంత్రి సీతక్క, ములుగు కలెక్టర్, ఎస్పీ, అదనపు కలెక్టర్లు, ఏఎస్పీలు కలిసి కన్నెపల్లి నుంచి సారలమ్మను మేడారంలోని గద్దెల వద్దకు తీసుకొస్తారు.

# హాస్పిటల్లో చికిత్స పొందుతున్న బాధితుడికి ఆర్థిక సహాయం అందించిన ఎం జె ఆర్

ఉర్కొండ మండలం రాచాలపల్లి గ్రామానికి చెందిన మాదుగుల చిన్న హుస్సేన్ కి సిర్సవాడ లో బైక్ యాక్సిడెంట్ జరిగింది. ఈ విషయం రచాలపల్లి ఎంపీటీసీ లావణ్య అమరేష్ రెడ్డి ద్వారా ఈ విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు %డ% నాగర్ కర్నూల్ కబడ్డీ మరియు కరాటి అసోసియేషన్ ఛైర్మెన్ ముచ్చర్ల జనార్దన్ రెడ్డి మహబూబ్ నగర్ ఎస్వీఎస్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న మాదుగుల చిన్న హుస్సేన్ కి 5,000 రూపాయలను ఊర్కొండ మండల ఎంపీపీ రాధాజంగయ్య రచాలపల్లి ఎంపీటీసి లావణ్య అమరేష్ రెడ్డి, రచాలపల్లి మాజీ ఉప సర్పంచ్ పరశురాములు,బంటి హాస్పిటల్ కి వెళ్లి పరామర్శించి ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.



# పరిశ్రమ లో కార్మికుడికి ప్రమాదం పట్టించుకోని యాజమాన్యం

## - కార్మికుడికి అండగా కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి

సంగారెడ్డి జిల్లా జన్నారం మండలం.బొల్లారం పారిశ్రామికవాడలోని ఓ ప్రైవేట్ పరిశ్రమ లో గత జులై నుండి బీహార్ రాష్ట్రానికి చెందిన జై ప్రకాష్ లాల్ హెల్పర్ గా పనిచేస్తున్నాడు గత డిసెంబర్ 7వ తేదీన పరిశ్రమలో ప్రమాదానికి గురయ్యాడు. యాజమాన్యం పట్టించుకోకపోవడంతో బీఆర్ఎస్ నాయకుడు కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి కార్మికుని కుటుంబానికి అండగా నిలిచాడు బుధవారం కార్మికుని తీసుకొని పరిశ్రమ యాజమాన్యంతో చర్చలు జరిపారు పరిశ్రమ యాజమాన్యం కార్మికుడికి అన్ని విధాల ఆదుకుంటామని హామీ ఇవ్వడంతో వెనుతిరిగారు.ఆనంద్ కృష్ణారెడ్డి కార్మికుడికి తన సొంత నిధుల నుండి 9వేల రూపాయలు కార్మికుడికి ఇచ్చారు.ఈ సందర్భంగా ఆనంద్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ బొల్లారంలో పొట్ట చేతులు పట్టుకొని ఇతర రాష్ట్రాల నుండి కార్మికులు వివిధ పరిశ్రమల్లో పనిచేస్తున్నారని వారికి ఏదైనా ప్రమాదం జరిగినా యాజమాన్యం పట్టించుకోకపోయినా చూస్తూ ఊరుకోమని ఆయన హెచ్చరించారు.



మొదటిపేజీ తరువాయి

# వందేండ్ల భవిష్యత్ కు ప్రణాళికలు

తెలంగాణ రాష్ట్ర వందేండ్ల భవిష్యత్‌ను ృష్టిలో ఉంచుకొని ప్రణాళికలు సిద్ధం స్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. లంగాణను ప్రపంచంతో పోటీ పడేలా ర్చిదిద్దుతామని అన్నారు. తమ ఫోకస్ ంతా అభివృద్ధిపైనే పెట్టామని అన్నారు. ందుకోసమే కేంద్ర మంత్రులతో భేటీ యినట్టు చెప్పారు. రాష్ట్రంలో ట్టుబడులు పెట్టే వారికి ప్రభుత్వం పూర్తి ్థాయిలో రక్షణ కల్పిస్తుందని, పరిశ్రమల ర్పాటుకు అవసరమయ్యే సౌకర్యాలను ూడా కల్పిస్తుందని అన్నారు. కొత్త ్రభుత్వం పారిశ్రామిక వేత్తలకు అన్ని ధాలుగా అండగా ఉంటుందని చెప్పారు. అలాగే ఏ స్థాయిలో ఉన్నవారైనా తమ ఆలోచనలను ప్రభుత్వంతో పంచుకోవచ్చని అన్నారు. వారి ఆలోచనలను కూడా అభివృద్ధికి ఉపయోగిస్తామని అన్నారు. బుధవారం హైదరాబాద్ లో నిర్వహించిన సీఐఐ విద్య, నైపుణ్యాభివృద్ధి సమావేశానికి సీఎం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ.. అపారమైన అనుభవం ఉన్న పారిశ్రామిక వేత్తలు తమ అనుభవాన్ని రంగరించి తెలంగాణ అభివృద్ధికి బాటలు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే 2050 నాటికి మాస్టర్ ప్లాన్ ఫర్ తెలంగాణ తయారు చేస్తున్నామని, రాష్ట్రం మొత్తం సింగిల్ యూనిట్ గా ప్రపంచంతో పోటీ పడాలన్నదే తమ ఆలోచన అని చెప్పారు. ఓఆర్ఆర్, ట్రిపుల్ ఆర్ మధ్య డ్రైపోర్టులను ఏర్పాటు చేస్తామని, ఫార్మా క్లస్టర్లను ఏర్పాటు చేయడంతో పాలు అక్కడ అన్ని వసతులు కల్పిస్తామని చెప్పారు. విద్య, వైద్యం, రోడ్లు, తాగునీరు ఇలా మౌలిక వసతులన్నీ కల్పిస్తామని సీఎం హామీ ఇచ్చారు. డిఫరెంట్ ఇన్వెస్టర్లను క్లస్టర్లుగా విడగొట్టనున్నామని సీఎం చెప్పారు. జహీరాబాద్‌లో నిమ్స్ ఏర్పాటుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిదని, త్వరలో ఏర్పాటు చేయబోతున్నమని సీఎం చెప్పారు. ఇంజినీరింగ్ చదివిన వాళ్లు కూడా 15 వేలకు పనిచేయడానికి సిద్ధంగా ఉన్నారని, స్కిల్ విషయంలో ఎక్కడో గ్యాప్ ఉందని తాను భావిస్తున్నానని, దానిని పూర్తి చేయడానికి ప్రయత్నించాలని కోరారు. తాము ప్రారంభించబోయే స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్లు ఇందుకు ఉపయోగపడతాయని భావిస్తున్నట్టు సీఎం చెప్పారు. ఆర్థిక ప్రగతికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. పెట్టుబడులకు రక్షణ కల్పించడమే కాకుండా.. లాభదాయకంగా ఉండేలా నిర్ణయాలు తీసుకుంటామని చెప్పారు. ఇందిరాగాంధీ విధానపరమైన నిర్ణయం తీసుకుని ఐడీపీఎల్‌ను ప్రారంభించినందునే ఫార్మా రంగంలో హైదరాబాద్ మెరుగైన స్థితిలో ఉందన్నారు. పాలకుల నిర్ణయాలు, విధానాలు రాష్ట్ర ఆర్థిక పురోగతికి తోడ్పడతాయని చెప్పారు. అవుటర్ రింగు రోడ్డు (ఓఆర్ఆర్) గురించి గతంలో మాట్లాడితే అవన్నీ అవసరమా అన్నారని.. ఇప్పుడు అదే హైదరాబాద్, తెలంగాణకు లైఫ్‌లైన్‌గా మారిందన్నారు.

# నా కల అదిలాబాద్ పార్లమెంట్ అభివృద్ధి

## - నా లక్ష్యం నెరవేర్చేది కాంగ్రెస్ నేతలే.

## - ఆత్రం సుగుణక్క

నా కల నెరవేరాలంటే అదిలాబాద్ పార్లమెంట్ పరిధిలో గల అన్ని గ్రామాలను అభివృద్ధి చేయడమేనని, నా లక్ష్యాన్ని నెరవేర్చాలంటే కాంగ్రెస్ నేతలు అంతా సహకరించాలని ఆత్రం సుగుణ కోరారు.బుధవారం అదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం మండలాల పర్యటనలో భాగంగా మధ్యాహ్నం జైనాథ్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులతో, కార్యకర్తలతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అదిలాబాద్ పార్లమెంట్ ఎంపీ బరిలో ఉన్నాననివెల్లడించారు. తనకు కాంగ్రెస్ పార్టీ నుండి టికెట్ వచ్చి తనని పార్లమెంట్ సభ్యురాలిగా గెలిపిస్తే అదిలాబాద్ పార్లమెంటు నియోజకవర్గాన్ని అన్ని రంగాలలోఅభివృద్ధి చేస్తానని అన్నారు. తనకు ఈ నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో గల సమస్యలు తన దృష్టిలో ఉన్నాయని వాటన్నింటినీ తీర్చినట్లయితే ఈ నియోజకవర్గంలో అన్ని రంగాలలో అభివృద్ధి చెందిముందుకు వెళుతుందన్నారు ఈ కార్యక్రమంలో జైనాథ్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ అభిమానులుతదితరులు పాల్గొన్నారు..




మొదటిపేజీ తరువాయి

# మహాలక్ష్మి కింద 2500 ఎప్పుడు ఇస్తారు

ఆరుగ్యారెంటీలను ఎలా అమలు స్తారో..వాటికి నిధులు ఎలా మకూరుస్తారో చెప్పాలని కేంద్రమంత్రి, జెపి అధ్యక్షుడు కిషన్ రెడ్డి డిమాండ్ శారు. గ్యారెంటీల అమలుకు కాంగ్రెస్ ద్ద ప్రణాళిక లేదన్నారు. ఈసందర్భంగా లంగాణ బిజెపి అధ్యక్షుడు కిషన్ రెడ్డి ంగ్రెస్ పార్టీపై కీలక వ్యాఖ్యలు చేశారు. ర్టీసీలో ఉచిత ప్రయాణం ద్వారా ప్రజల వితాల్లో వెలుగులు రావని చెప్పారు. ఆరు ్యరెంటీలు ఎప్పటి నుంచి అమలులోకి సుకొస్తారని ప్రశ్నించారు. మహాలక్ష్మి థకం కింద మహిళలకు రూ. 2500 ప్పటి నుంచి ఇస్తారన్నారు. ఆరు ్యరెంటీలు అయ్యేది కాదు.. పోయేది దని ప్రభుత్వం చేతులెత్తేసిందని రోపించారు. ఆరు గ్యారెంటీలు ఎలా మలు చేస్తారో ప్రజలకు చెప్పారా?.. ఆరు ్యరెంటీలను ఎప్పటి నుంచి.. ఏరకంగా మలు చేస్తారో చెప్పాలని డిమాండ్ శారు. ప్రజల దృష్టిని మళ్లించేందుకే ఆర్ఎస్, కాంగ్రెస్ ఆరోపణలు, ్యారోపణలు చేస్తోందని మండిపడ్డారు. న్నికలకు ముందు బిఆర్ఎస్ ఎమ్మెల్యేలపై ంగ్రెస్ ఛార్జిషీట్ ప్రకటించింది. ఛార్జిషీట్ల ధారంగా కేసులు ఎందుకు నమోదు చేయలేదని కిషన్ రెడ్డి ప్రశ్నించారు. ఛార్జిషీట్ నిజమైతే బిఆర్ఎస్ ఎమ్మెల్యేలపై చర్యలు ఎందులు లేవని ఆయన అడిగారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ ఒకటే.. రెండు కుటుంబ పార్టీలేనని కిషన్ రెడ్డి తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ తో పోటీ పడాల్సిన అవసరం లేదని కిషన్ రెడ్డి అన్నారు. బిఆర్ఎస్ కు ఈ ఎన్నికల్లో పోటీకి ఎలాంటి అజెండా లేదని చెప్పారు. బిఆర్ఎస్ ఒక్క సీటు రాకున్నా జనానికి వచ్చే నష్టం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీకి ప్రధాని అభ్యర్థి ఎవరో తెలియదని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న హిమాచల్ లో అన్ని ఎంపి సీట్లు గెలుస్తున్నామని ఆయన వెల్లడిచారు. కర్నాటకలో 25 సీట్లు బిజెపి గెలవబోతుందన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ 3-4 సీట్లు గెలిచినా రాష్ట్రానికి ప్రయోజనం ఉండదని చెప్పారు. మోడీని మరోసారి ప్రధాని కాకుండా ఎవరూ ఆపలేరని కిషన్ రెడ్డి జోస్య చెప్పారు. తెలంగాణలో అత్యధిక సీట్లు బిజెపి గెలవకుండా ఏ శక్తి అడ్డుకోలేదని ఆయన ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ పై అప్పుడే ప్రజల్లో వ్యతిరేకత మొదలైందన్నారు. అలవికాని హామీలిచ్చి రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని కిషన్ రెడ్డి ఆరోపించారు. సోనియా కుటుంబానికి సేవ తప్ప.. హామీల అమలుపై కాంగ్రెస్ కు దృష్టి లేదని చెప్పారు. హమీలు నెరవేర్చడానికి ఆర్థిక వనరులు ఎలా సమకూర్చుకుంటారో చెప్పాలని డిమాండ్ చేశారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికలు తెలంగాణకు సంబంధించినవి కావు.. దేశానికి సంబంధించిన ఎన్నికలని అన్నారు. ప్రజలంతా నరేంద్రమోదీని ఆశీర్వదించాలని కోరారు. మన పిల్లల కోసం, దేశం కోసం, దేశ భవిష్యత్తు కోసం మోదీని ఎన్నుకోవాలని సూచించారు. 2013లో తెలంగాణ సాధన కోసం ఇక్కడ నుంచే ప్రారంభించిన పోరు యాత్ర తెలంగాణ సాధనలో కీలక పాత్ర పోషించింది. అప్పుడు కేంద్రంలో ఉన్న కాంగ్రెస్ మెడలు వంచి తెలంగాణ సాధించుకున్నామని తెలిపారు. తెలంగాణలో కూడా మార్పు రావడమే లక్ష్యంగా విజయ సంకల్ప యాత్ర చేస్తున్నామన్నారు. నరేంద్ర మోదీ మూడోసారి ప్రధాని కావాలని ప్రతీ ఒక్కరూ కోరుకుంటున్నారని తెలిపారు. తొమ్మిదేళ్లు కేసీఆర్ కుటుంబం రాష్ట్రాన్ని దోచుకుంటే.. ఇప్పుడు రాహుల్ గాంధీ తెలంగాణను దోచుకొని వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో ఖర్చు పెట్టడానికి వాడుతున్నారని ఆరోపించారు. ప్రస్తుత కాంగ్రెస్

ప్రభుత్వం రాహుల్ గాంధీకి ట్యాక్స్ కడుతుందని విమర్శించారు. దేశ వ్యాప్తంగా నరేంద్ర మోదీ ప్రభుత్వం పేదలకు 4 కోట్ల ఇండ్లు కట్టించిందని తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఒక్కరికి కూడా డబుల్ బెడ్రూమ్ ఇండ్లు ఇవ్వలేదని కిషన్ రెడ్డి విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అంటే అవినీతి, కుంభకోణాలే ఉంటాయని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్? రెడ్డి విమర్శించారు. గత తొమ్మిదిన్నర సంవత్సరాలుగా నరేంద్ర మోదీ దేశంలో అవినీతి రహిత పాలన అందిస్తున్నారని తెలిపారు. ఇప్పుడు దేశ వ్యాప్తంగా ఉగ్రవాదాన్ని ఉక్కుపాదంతో మోదీ ప్రభుత్వం అణచివేసిందన్నారు. పేద ప్రజల కష్టాల తీర్చడానికి నరేంద్ర మోదీ పని చేస్తున్నారని చెప్పారు. దేశంలో కరెంటు కోతలు, ఎరువుల కోరతలు లేవని కిషన్ రెడ్డి వెల్లడించారు. తెలంగాణలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం అనేక అలివి కాని హామీలతో అధికారంలోకి వచ్చిందని కిషన్ రెడ్డి మండిపడ్డారు. తాను ప్రమాణ స్వీకారం చేసిన రోజు నుంచి కరెంటు బిల్లులు కట్టొద్దన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటి వరకు అతీగతీ లేదని విమర్శించారు. తాను రాగానే రైతులకు రుణమాఫీ, ఎకరానికి రూ.15,000, మహిళలకు రూ.2500 ఇస్తా అని చెప్పారు. మహాలక్ష్మి లేదు.. మహారాజు లేదు.. వాళ్లు మాత్రం కుర్చీలో కూర్చున్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ కుటుంబ, అవినీతి, ప్రజలను మోసం చేసే పార్టీలని ఆరోపించారు.

# వాలంటీర్ వ్యవస్థ దేశానికి ఆదర్శంగా నిలిచింది...ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి.

**-వాలంటీర్లకు వందనం కార్యక్రమంలో పురస్కారాల అందజేత.**

**- రానున్న కాలంలో వాలంటీర్ల వ్యవస్థ మరింత భలోపేతం.**



నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 21. జనవాహిణి న్యూస్.

రాష్ట్రంలో వైఎస్సార్సీపీ ప్రభుత్వం అధికారం చేపట్టి ప్రజలకు మరింత మెరుగైన సేవలను అందించాలన్న ఉద్దేశ్యంతో అలాగే పురసేవలను స్థానికంగా తమ నివాస ప్రాంతా ప్రజలకు అందుబాటులో ఉంచేందుకు జగన్ మోహన్రెడ్డి ప్రభుత్వం దేశంలో ఎక్కడా ఎన్నడూ లేని విధంగా సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేయడం జరిగింది. సచివాలయ సేవలను ప్రజల ముంగిటకు,గడప చెంతకు తీసుకురావడానికి ప్రజలకు అందించే ప్రభుత్వ సంక్షేమ పథకాలు,పౌరసేవలను అందించేందుకు ప్రతి 50 ఇళ్లకు ఒక వాలంటీర్ను ఏర్పాటు చేయడం జరిగింది. వీరంతా స్వచ్ఛంద సేవకులుగా ఉంటూ ప్రజలకు తలలో నాలుకగా సేవలను అందిస్తున్నారు. ఉత్తమ సేవలను అందించిన వాలంటీర్లను ప్రభుత్వం గుర్తించి సేవా మిత్రా,సేవా రత్న,సేవా వజ్ర పురస్కారాలను,నగదును అందించడం జరుగుతున్నది. మంగళవారం వాలంటీర్లకు వందనం కార్యక్రమంలో భాగంగా స్థానిక టౌన్ హాల్ నందు నంద్యాల టౌన్ పరిధిలోని వార్డు సచివాలయాల పరిదిలో ఉత్తమ సేవలు అందించిన వాలంటీర్లకు కూడా ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి చేతుల మీదుగా పురస్కారాలు,ప్రశంసాపత్రాలు,నగదు అందజేశారు. వాలంటీర్ల సేవలను ఎమ్మెల్యే ప్రశంసించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం,ముఖ్యమంత్రి జగన్ మోహన్రెడ్డి ఏర్పాటు చేసిన సచివాలయ వ్యవస్థ,వాలంటీర్ వ్యవస్థ దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. దేశంలోని పలు రాష్ట్రాలలో సచివాలయ వ్యవస్థ,వాలంటీర్ వ్యవస్థను అమలు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారన్నారు. వాలంటీర్లు అందించే సేవలు మరువలేనివని,వారు కుటుంబంలో సభ్యులలాగ,మమేకమైపోయారని పేర్కొన్నారు. వీరి సేవలను గుర్తించి వరుసగా ప్రతి ఏడాది పురస్కారాలను,న గదును అందజేస్తున్నామన్నారు. భవిషత్తులో వాలంటీర్ వ్యవస్థను మరింత భలోపేతం చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి, రాష్ట్ర మార్క్ఫెడ్ చైర్మన్ పీపీ నాగిరెడ్డి,ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ డా.శశికళారెడ్డి,దృశ్యకళల డైరెక్టర్ సునీత అమృ తరాజ్,బెస్తసంఘం డైరెక్టర్ చంద్రశేఖర్,మున్సిపల్ వైస్ చైర్మన్లు గంగిశెట్టి శ్రీధర్,పాంషావలి, ఆప్కో డైరెక్టర్ సుబ్బరాయుడు, శిల్పా మహిళా సహకార్ చైర్పర్సన్ నాగినిరవిసింగారెడ్డి, ఏపీ.ఎమ్మెస్.ఎం.ఈ.డైరెక్టర్ కాజీ అబుల్ కలం,జిల్లా సాంస్కృతిక విభాగం అధ్యక్షులు టివి రమణ, వైసిపి నాయకులు దేశం సుధాకర్ రెడ్డి,మున్సిపల్ కౌన్సిలర్స్ వార్డు ఇన్చార్జీలు వార్డు వాలంటీర్లు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

# 158 కోట్లతో నిర్మించిన అమృత్ శాశ్వత నీటి పథకం ప్రారంభం... ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథరెడ్డి, ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి.





నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 21. జనవాహిణి న్యూస్.

నంద్యాల ప్రజల దాహార్తిని తీర్చేందుకు 158కోట్ల రూపాయలతో నిర్మించిన అమృత్ నీటి పథకాన్ని బుధవారం రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథరెడ్డి,ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి,ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి ప్రారంభించారు. వెలుగోడు రిజర్వాయర్ నుండి నీటిని ఫ్లోటింగ్ పాంటూన్ సిస్టం ద్వారా డెడ్ స్టోరేజ్ నుండి నీటిని తీసుకొని పైపైన్ల ద్వారా నంద్యాలకు చేర్చి ఫిల్టర్ బెడ్ల ద్వారా నీటి శుద్ధి చేసి త్రాగునీటిని సరఫరా చేయడం జరుగుతుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మొట్ట మొదటి సారిగా చేపడుతున్న శాశ్వత నీటి పథకం. ఈ పథకం ద్వారా నంద్యాల పట్టణ మరియు పరిసర గ్రామాల ప్రజలకు శాశ్వత నీట సమస్య పరిష్కారం కావడం సంతోషంగా ఉందని మంత్రి పేర్కొన్నారు. కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి,జిల్లా కలెక్టర్ డా.శ్రీనివాసులు,ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ డా.శశికళరెడ్డి,దృశ్యకళల డైరెక్టర్ సునీత అమృతరాజ్,ఆర్డీఓ మల్లికార్జునరెడ్డి,మున్సిపల్ వైస్ చైర్మన్లు గంగిశెట్టి,పాంషావలి,మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి,శిల్ప మహిళా సాహకార్ బ్యాంక్ చైర్పర్సన్ నాగిని రవి సింగారెడ్డి,హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి బుగ్గన రాజేంద్రనాథరెడ్డి మాట్లాడుతూ నంద్యాల ప్రజల దాహార్తిని తీర్చేందుకు శాశ్వత ప్రాతిపదికన 158కోట్ల రూపాయల వ్యయంతో దాదాపు 35 కిలోమీటర్ల దూరం నుండి వెలుగోడు రిజర్వాయర్ నుండి 30 ఎమ్ఎల్డి నీటి సామర్థ్యంతో నూతన విధానంలో ఫ్లోటింగ్ పాంటూన్ ద్వారా పంపింగ్ చేసి నంద్యాలలో ఫిల్టర్ బెడ్ల ద్వారా నీటిని శుద్ధి చేసి త్రాగునీటిని అందించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి రాయలసీమలో శాశ్వత అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టారన్నారు. అందులో అమృత్ పథకం,నంద్యాల నుండి జమ్మలమడుగు జాతీయ రహదారి,ఆత్మకూరు నుండి నంద్యాల జాతీయ రహదారి,ఉమ్మడి కర్నూలు జిల్లాలో సుంకేసుల ప్రాజెక్ట్ నీటి సరఫరా కింద 80కోట్లతో నిర్మాణపు పనులు,ఉమ్మడి కర్నూలు జిల్లాలో 140కోట్లతో సిల్వర్ జూబిలీ క్లస్టర్ యూనివర్సిటీని నిర్మాణం,రాయలసీమ ప్రాంతంలో నేషనల్ లాయూనివర్సిటీ ఏర్పాటుకు ప్రతిపాదనలు,హైకోర్టు ఏర్పాటుకు అనుమతులు,నంద్యాలలో 500 కోట్లతో మెడికల్ కళాశాల వంటి శాశ్వత అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టామన్నారు. అయితే ప్రభుత్వం ఏర్పాటు కాబడిన తర్వాత టీడీపీ ప్రభుత్వం చేపట్టిన పెండింగ్ పనుల సమస్యల పరిష్కారంతో ఒక ఏడాది గడచిపోయిందని,ఆతర్వాత దాదాపు సంవత్సరం ఆరునెలలు కరోనా కాలంతో అభివృద్ధి పనులకు ఆటంకం కలిగిందన్నారు. కేవలం 2సంవత్సరాల ఆరునెలల కాలంలో ప్రతికూల పరిస్థితులను అధిగమించి రాయలసీమ ప్రాంతంలో ఎంతో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టామని గర్వంగా చెబుతున్నామన్నారు. వీటన్నింటిని సాధించేందుకు ఎమ్మెల్యే,ఎంపీ,జెడ్పీ చైర్మన్ ల కృషి ఎంతో ఉందన్నారు. ప్రజాసేవలో నిమగ్నమైన నాయకులను ప్రజలు ఆదరించాలని,ప్రతిపక్షనాయకులు చేస్తున్న దుష్ప్రచారాలను నమ్మరాదని చెప్పారు. చిన్న సమస్యను పెద్దదిగా చేసి ప్రతిపక్షాలు అవాస్తవాలు చెబుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు,కోఆప్షన్ సభ్యులు,వైసిపి నాయకులు రామలింగారెడ్డి,విజయ శేఖర్ రెడ్డి,దేశం సుధాకర్ రెడ్డి,వార్డు ఇన్చార్జిలు,మున్సిపల్ ఇంజనీర్లు పాల్గొన్నారు.

# భారతదేశంలో అన్నపూర్ణ లాంటి రాష్టాన్ని ఎడారిగా మార్చారు.

**- - నవ నందుల నిలయంలో సాగు,తాగునీరు కు ఇక్కట్లు.**

**- నంద్యాల బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ అభిరుచి మధు.**






నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 21. జనవాహిణి న్యూస్.

భారతదేశంలో అన్నపూర్ణ లాంటి రాష్ట్రాన్ని వైసిపి ప్రభుత్వం ఎడారి లా మార్చిందని నంద్యాల బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ అభిరుచి మధు పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా బీజేపీ పార్టీ అధిష్టానం మేరకు ప్రజా పోరు యాత్రకు శ్రీకారం చుట్టారు. నంద్యాల పార్లమెంట్ ఎన్నికల కార్యాలయం వద్ద పూజలు నిర్వహించి భారీ వాహనాలతో గ్రామాలకు బయలుదేరారు. నంద్యాల మండలం లోని కొత్త పల్లె,బిల్లలాపురం,అబాండం తాండా,అయ్యాలురు గ్రామాల్లో ప్రజా పోరు యాత్రకు విచ్చేసిన బీజేపీ నాయకులకు పూలవర్షం తో ఘన స్వాగతం పలికారు. కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి కేంద్రప్రభుత్వం ఇస్తున్న పథకాల కరపత్రాలను ఇంటింటికీ తిరిగి పంపించేశారు. ప్రచార రథం పై గ్రామాల్లో తిరిగారు. ప్రధాన కూడలిలో ఆయన మాట్లాడుతూ భారతదేశంలో అన్నపూర్ణ లాంటి రాష్ట్రాన్ని వైసిపి ప్రభుత్వం ఎడారిగా మార్చిందని ఆరోపించారు. నవనందులకు ప్రసిద్ది అయిన నంద్యాల లో సాగు,తాగునీరు కు రైతులు,ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రాజధాని లేని రాష్ట్రం కావడంతో సిగ్గుపడాలనీ అన్నారు. యువత ఉద్యోగాలు,ఉద్యోగులకు జీతాలు,అభివృద్ధి,అవినీతి లేని రాష్ట్రాన్ని చూడాలన్నా బీజేపీ ప్రభుత్వంతో నే సాధ్యమవుతుందని అన్నారు. పరిశ్రమలు రావడంలేదు,ఉన్న పరిశ్రమలు పారిపోతున్నాయని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం పెట్టిన పథకాలకు రాష్ట్ర ప్రభుత్వం స్టిక్కర్లు వేసి గొప్పలు చెప్పుకుంటుంది అని విమర్శించారు. అమృత పథకానికి నిధులు ఇచ్చినా కమీషన్ లా కక్కుర్తి తో పూర్తికాలేదు అని విమర్శించారు. అప్పుల రాష్ట్రం మన రాష్ట్రమే అన్నారు. ప్రజలపై పన్నుల భారం వేస్తున్న చెత్త ప్రభుత్వాన్ని తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. నంద్యాలకు సండే ఎమ్మెల్యే కావాలా,పాలన చేసే నాయకుడు కావాలో తేల్చుకోవాలని అన్నారు. రాష్ట్రం అభివృద్ధి,బాగుపడాలంటే బీజేపీ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, కసెట్టీ కృష్ణ మూర్తి,చంద్ర శేఖర్,గంగాధర్,స్వాతి,బాలన్న తదితరులు పాల్గొన్నారు.

# మహబూబ్ నగర్ జిల్లా సమీపంలో చెట్టును ఢీకొన్న కారు

**- ఎస్సై సహా ముగ్గురు మృతి**



జనవాహిని న్యూస్ (ప్రతినిధి)ఫిబ్రవరి 21

మహబూబ్నగర్ జిల్లా భూత్పూర్ మండలం అన్నసాగర్ వద్ద %చీఎ% -44పై ఈరోజు మధ్యాహ్నంఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. హైదరాబాద్ నుంచి అనంతపురం వెళ్తుండగా కారు చెట్టును ఢీకొట్టింది. ప్రమాదంలో ప్యామీలి ఎస్సై సహా ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు.మృతులను ఎస్సై వెంకటరమణ, ఆయన అల్లుడు పవన్ సాయి, డ్రైవర్ చంద్రగా గుర్తించారు. ఎస్సై వెంకటరమణ కుమార్తె అనూషకు తీవ్రగాయాలు అయ్యాయి.
దీంతో మహబూబ్నగర్ ప్రభుత్వాసుపత్రిలో అనూషకు చికిత్స అందిస్తున్నారు.

# అజీజ్ కుటుంబాన్ని్ఽ స్నేహితులు

అజీజ్ కుటుంబాన్ని్ఽ స్నేహితులు

జలవాహిని న్యూస్ ( ప్రతినిధి) ఫిబ్రవరి 21




మహబూబ్ నగర్ జిల్లా లోని మహమ్మదాబాద్ మండల కేంద్రంలో గల తుర్క షేక్ పల్లి గ్రామపంచాయతీలో కొంతకాలంగా నివసిస్తున్న అజీజ్/బురాను కొన్ని రోజుల క్రితం (జనవరి)లో గుండెకు సంబంధించిన వ్యాధితో అకా లంగా మరణించిన విషయం తెలుసుకున్న మహమ్మదాబాద్ జడ్పీహెచ్ఎస్ బాలుర ఉన్నత పాఠశాలలో చదివిన 1994/95 బ్యాచ్ పదవ తరగతి మిత్రులు తమ మిత్రుడు లేడని తెలుసుకొనిబాధతో వారి కుటుంబ సభ్యులకు తమకు తోసినంత సహాయ సహకారాలు అందించడం జరిగింది. ఉడుత భక్తి గా రూపాయలు యాభై వేలు(50.000) మరియు అయిదు వేల నిత్యావసర సరకులు అందజేయడం జరిగింది. ఇట్టి విషయంలో తమ మిత్రుడు మాకు ఎంతగానో సహాయం చేసేవాడు అందరితో కలిసిమెలిసి ఐకమత్యంతో ఉండేవాడు మంచి స్నేహితుని కోల్పోయామన్న బాధతో మీకు చేస్తున్నటువంటి ఈ చిన్న సహకారం మా మిత్రునికి వారి కుటుంబ సభ్యులకు అన్ని విధాల ఆపద సమయంలో ఆదుకుంటామని మా మిత్రుడు లేని లోటు మాకు ఎవరూ తీర్చలేరు అని బాధతో ఆవేదన వ్యక్తం చేస్తూ అందుబాటులో ఉన్నటువంటి మిత్రులు చెన్న కేశవులు,వసీమ్,వెంకటయ్య,అంజి రెడ్డి అజీమ్ వారి ఇంటికివెళ్లి కుటుంబ సభ్యులను ఓదార్చడం జరిగింది .మిత్రుని కుటుంబానికి ఎల్లవేళలా అండగాఉంటామని మనోధర్య నీ ఇస్తూ మా మిత్రుని ఆత్మ కు శాంతి చేకూరాలని కోరుకున్నారు.

# శ్రీ గంగా మాత మైసమ్మ తల్లి ప్రథమ వార్షికోత్సవం లో పాల్గొన్న నీలం మధు ముదిరాజ్



పటాన్చెరు ఫిబ్రవరి 21 (జనవాహిని న్యూస్ ప్రతినిధి (శ్రీనివాస్) సంగారెడ్డి జిల్లా రాయికోడు మండలం హుస్నాబాద్ గ్రామంలో నిర్వహిస్తున్న శ్రీ గంగా మాత మైసమ్మ తల్లి ప్రథమ వార్షికోత్సవానికి ఆయన హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు, నిర్వాహకులు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్ ఎం ఆర్ వ్యవస్థాపక అధ్యక్షులు కు ఘన స్వాగతం పలికారు గణపతి పూజ, చండీ హోమం వంటి కార్యక్రమాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా నిర్వాహకులు ఆయన్ని ఘనంగా సత్కరించారు. కాంగ్రెస్ నాయకులు నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ ఊరురా మైసమ్మ తల్లి నిర్వహిస్తుంటారని అయితే ఇక్కడ ప్రత్యేకంగా ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం భక్తులకు వైభవ వేదంగా కన్నుల పండగగా ఉందని ఆయన తెలిపారు




భక్తులందరూ అమ్మవారిని దర్శించుకుని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరినట్లు ఆయన చెప్పారు. ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండి సేవలు అందించే విధంగా ముందుకు సాగుతానని ఆయన చెప్పారు, ఈ కార్యక్రమంలో తామ్మలి రాజు,గోపాల్,హనుమంత్,

# నంద్యాల పొన్నాపురం కాలనీ చౌరస్తా డాబా వద్ద చాయ్ పే చర్చా కార్యక్రమంలో ఎన్.యండి ఫిరోజ్.

నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 21. జనవాహిణి న్యూస్.

నంద్యాల పొన్నాపురం కాలనీ చౌరస్తా డాబా వద్ద చాయ్ పే చర్చా కార్యక్రమంలో ఎన్.యండి ఫిరోజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్.యండి ఫిరోజ్ మాట్లాడుతూ నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గంలో ఎటువంటి అభివృద్ధి జరగకుండా చూసుకోవడమే ఈ ఎమ్మెల్యే ప్రధాన విధి అని అన్నారు,అభివృద్ధి జరగకపోతేనే ఎన్నికల్లో తన డబ్బుల సంచులకి విలువ ఉంటుందని అభివృద్ధి జరిగితే ప్రజలు తన డబ్బులకు విలువ ఇవ్వకుండా అభివృద్ధి చేసేవారికి ఓటు వేస్తారని తెలిసి నంద్యాలను అభివృద్ధి కాకుండా వారంలో ఒక రోజు సండే నంద్యాలకు వచ్చి చూసుకుంటున్నారని అందుకే వారికి సండే ఎమ్మెల్యే అని వారి కార్యకర్తలే నామకరణం చేశారని తెలిపారు. పొన్నాపురం కాలనీ నందు అభివృద్ధి చేసేదానికి ఎన్నో అవకాశాలు ఉన్నాయని అయిన ఈ ఎమ్మెల్యే ఒక్కరోజు కూడ ఈ ప్రాంతాన్ని పట్టించుకునే దాఖలాలు లేవని తెలియజేశారు. 20 ఏళ్ల నుండి నంద్యాల అభివృద్ధి ఏ మాత్రం చెయ్యకుండా ధృతరాష్ట్ర కౌగిలిలో నలిగిపోయినట్టు నంద్యాల నలిగిపోతుందన్నారు. ఈ 20 ఏళ్లలో నంద్యాల అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కోసం వందల కోట్ల నిధులు వచ్చిన వాటిని శిల్పా కుటుంబం అక్రమంగా కాజేసి కనీసం నంద్యాలలో కాలువలు కూడ సరిగ్గా వేయలేదన్నారు. మున్సిపాలిటీని అడ్డం పెట్టుకొని వీరు చేస్తున్న అవినీతి బయటకు రాకుండా ఉండేందుకు రాత్రికి రాత్రే మున్సిపాలిటీలోని ప్రభుత్వ ఫైళ్లు ఉండే రూములను కాల్చేసే ఘన చరిత్ర ఉన్న ఏకైక కుటుంబం శిల్పా కుటుంబానిదేని అన్నారు. పొన్నాపురం కాలనీకి పారిశుద్ధ్య సిబ్బంది రావడంలేదని,కలుషిత త్రాగునీరు రావడంతో ప్రజలు చిన్న



పిల్లలు తరుచూ రోగాలకు గురవతున్నారన్నారు. టీడీపీ నుండి నంద్యాలలో ఫరూక్ బరిలో ఉన్నారని తెలిసి వెన్నులో భయంపుట్టి 20 ఏళ్ల క్రితం ఫరూక్ గారి హయాంలో వేసిన రోడ్లకు ఎన్నికల సమయంలో మరమ్మతులు చేస్తున్నారని అన్నారు. మార్పు రావాలి తిరిగి తెలుగుదేశం ప్రభుత్వం రావాలి మన నంద్యాల భవిష్యత్తు బాగుండలంటే ఎన్.యండి ఫరూక్ గారికి మీ అందరి సంపూర్ణ సహకారం ఉండాలని ఎన్.యండి ఫిరోజ్ అభ్యర్తించారు.

# బీజేపీ రాష్ట్ర కార్యాలయ కార్యదర్శి పాలూరు శ్రీనివాస్ గారికి ఘన నివాళి..



బనగానపల్లె. ఫిబ్రవరి 21. జనవాహిణి న్యూస్.

స్థానిక బనగానపల్లె అసెంబ్లీ బీజేపీ కార్యాలయం లో బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ బీవీ.సుబ్బారెడ్డి గారి అధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయ కార్యదర్శి శ్రీ పాలూరి శ్రీనివాసరావు గారి అకాలమరణానికి చింతిస్తూ వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలురి శ్రీనివాస్ గారి మరణం భారతీయ జనతా పార్టీ కి తీవ్ర లోటు అని అలాగే ప్రతి కార్యకర్తలకు ప్రతి నాయకుని కి ఒక పెద్ద దిక్కును కోల్పోవడం జరిగిందని ఆయన అన్నారు. పాలురీ శ్రీనివాస్ గారు భారతీయ జనతా పార్టీకి ఏనలేని సేవలు అందించిన గొప్ప వ్యక్తి సౌమ్యుడు పార్టీ విధేయుడు అటువంటి వారి అడుగు జాడల్లో నడవాలని అలాగే వారి ఆశయాల సాధనకు ప్రతీ ఒక్కరు కృషీ చేయాలనీ వారి కుటుంబానికి అండగా ప్రతీ బీజేపీ నాయకులు కార్యకర్తలు అండగా ఉంటారని వారు అన్నారు. బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు శరత్ చంద్ర కుమార్ మాట్లాడుతూ పాలూరి శ్రీనివాస్ గారు భారతీయ జనతా పార్టీకి మరియు కార్యకర్తల వారధిగా ఉంటూ కార్యకర్తలకు అండగా ఉంటూ పెద్ద దిక్కుగా పెరు పొందిన నాయకుడు వారినీ కోల్పోవడం చాలా బాధాకరం అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి శివ కృష్ణ యాదవ్,బీజేపీ కిసాన్ జిల్లా ఉపాధ్యక్షులు శివరామిరెడ్డి,మండల అధ్యక్షులు కొలిమిగుండ్ల రామ సుబ్బయ్య,సంజామాల మండల అధ్యక్షులు చిన్నయ్య యాదవ్,జనసేన జిల్లా నాయకులు గబ్బర్ సింగ్,బీజేపీ సీనియర్ నాయకులు దమ్మాల వేంకట సుబ్బయ్య,బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి మహేష్,చంటి తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో 485 పోస్టులకు నోటిఫికేషన్లు వేయండి

ఎద్దపల్లి:రామగిరిబీ(జనవాహిని స్టాఫ్ రిపోర్టర్ రమేష్

ఈ ఏడాది వెయ్యి మందికి సింగరేణిలో కారుణ్య నియామకాలు

కొత్తగూడెంలో 10.5 మెగావాట్ల సోలార్ ప్లాంట్ ప్రారంభానికి సిద్ధం చేయండి

థర్మల్ విద్యుత్ కేంద్రాలకు బొగ్గు కొరత లేకుండా చూడాలి

ఈ నెల 26న కొత్త గూడెంలో సోలార్ ప్లాంట్ ను ప్రారంభించనున్న భట్టి విక్రమార్కసింగరేణి సీ.ఎండీ ఎన్.బలరామ్ కు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశాలుసింగరేణి అభివృద్ధి, సంక్షేమ కార్యాక్రమాలపై ఉప ముఖ్యమంత్రి భట్టి సమీక్ష సింగరేణి కాలరీస్ లో ఖాళీగా ఉన్న 317 డైరెక్ట్ రిక్రూట్మెంట్ పోస్టులను, అలాగే 168 ఇంటర్నల్ రిక్రూట్మెంట్ పోస్టులను తక్షణమే భర్తీ చేసేందుకు వీలుగా నోటిఫికేషన్లు సిద్ధం చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు సింగరేణి ఛైర్మన్ అండ్ ఎం.డీ బలరామ్ నాయక్ ను ఆదేశించారు.

సింగరేణి లో కారుణ్య నియామక ప్రక్రియను వేగంగా చేపట్టాలని, ఈ ఏడాదిలో కనీసం వెయ్యి మంది వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలన్నారు. సింగరేణి కాలరీస్ ఆధ్వర్యంలో చేపట్టాల్సిన అభివృద్ధి , సంక్షేమ కార్యక్రమాలపై బుధవారం సచివాలయంలో సింగర్రేణి సంస్థ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరామ్, డైరెక్టర్(పర్సనల్) శ్రీ ఎన్.వి.కె.శ్రీనివాస్, ఇతర అధికారులతో డిప్యూటి సీఎం ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహి3ంచారు. ఈ సందర్భంగా డిప్యూటి సీఎం మాట్లాడుతూ ఉద్యోగాల నియామక ప్రక్రియ చాలా పారదర్శకంగా ఉండాలన్నారు. పరీక్షల్లో ఏలాంటి అవకతవకలు జరిగినా ఉపేక్షించేది లేదన్నారు. నోటిఫికేషన్ల ప్రక్రియ పకడ్బందీగా ఉండాలని సూచించారు. ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సింగరేణి ఉద్యోగ మేళలో ఇచ్చిన హామీ మేరకు వారసుల వయో పరిమితిని 35 ఏళ్ల నుంచి 40 ఏళ్లకు పెంచే విషయంలో వీలైనంత త్వరగా సానుకూల నిర్ణయం తీసుకోవాలని చెప్పారు. సింగరేణి కార్మికుల కోసం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తో ఏలాంటి ప్రీమియం చెల్లించనవసరం లేకుండా చేసుకున్న రూ.కోటి ప్రమాద బీమా అవగాహన ఒప్పందం పురోగతి గురించి ఆరా తీశారు. ప్రమాదభరితమైన బొగ్గు రంగంలో పనిచేస్తున్న 43 వేల మంది ఉద్యోగులకు కోటి రూపాయల ప్రమాద బీమా అందించడం ద్వారా వారి కుటుంబాలకు ఆర్థిక భద్రత ను కల్పించిన

# ఉద్యోగ విరమణ పొందనున్న అధికారి కి ఆత్మీయ సన్మానం. పెద్దపల్లి:రామగిరిబీ




జనవాహిని స్టాఫ్ రిపోర్టర్ రమేష్)

బుధ వారం జీ .ఎం కార్యాలయము లో ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు సమావేశంలో సర్వే జనరల్ మేనేజర్ గా విధులు నిర్వహిస్తు, ఈ నెల 29 న ఉద్యోగ విరమణ పొందనున్న శ్రీ పీ. శశి కాంత్ రవి, ని అర్జీ -3 జీ.ఎం శ్రీ ఎన్. సుధాకర రావు, ఏ.పీ. ఏ ఇంఛార్జి జీ. ఎం శ్రీ కే.నాగేశ్వర రావు లతో పాటు ఇతర అధికారులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జి.ఎం లు మాట్లాడుతూ శ్రీ పీ.శశికాంత్ రవి సింగరేణి సంస్థలో 36 సంత్సరాల పాటు వివిధ పదవుల్లో విధేయతతో, అంకిత భావంతో అందించిన సేవలు అందరికీ ఆదర్శమన్నారు. ఉద్యోగ విరమణ అనంతరం వారి శేషజీవితం ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో గడపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్లు పీ.ఎలీషా, సీతారామం, ఎస్ వో టు జీ.ఎం జీ. రఘు పతి, ఫైనాన్స్ ఎ.జీ.ఎం పీ.శ్రీనివాసులు, ప్రాజెక్ట్ అధికారి ఎన్.రాధ కృష్ణ, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ సి. హెచ్.వెంకట రమణ,ఏరియా సర్వే అధికారి జైనుల బద్దిన్, డి.జీ.ఎం, ఐ. ఈ. డి కే.చంద్రశేఖర్, పర్సనల్ మేనేజర్ ఎం. రవీందర్ రెడ్డి, పర్యావరణ అధికారి పీ.రాజా రెడ్డి, ఏరియా సెక్యూరిటి అధికారి ఇ.లక్ష్మి నారాయణ ,ఐ.టీ ఆర్.రాజేశ్వరి, ఎస్టేట్స్ ఎస్.శ్యామల లతో పాటు ఇతర విభాగాల అధిపతులు, అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# అన్నెం వారి మరియు బోరెడ్డి వారి వివాహమునకు హాజరైన టీడీపీ రాష్ట్ర కార్యదర్శి సీనియర్ న్యాయవాది తాతిరెడ్డి తులసి రెడ్డి.



నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 21. జనవాహిణి న్యూస్.

నంద్యాల మండలం కొత్తపల్లె గ్రామానికి చెందిన బొరెడ్డి రమాదేవి బొరెడ్డి నాగార్జున రెడ్డి గార్ల కుమార్తె లీలావతి వివాహము ఆళ్లగడ్డ పట్టణంలోని ఏ.వి ఫంక్షన్ హాల్ నందు జరిగిన కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి సీనియర్ న్యాయవాది తాతిరెడ్డి తులసి రెడ్డి పాల్గొన్నారు, ఆయనతోపాటు ఆయన సోదరుడు ఈ వివాహ కార్యక్రమంలో తాతిరెడ్డి నాగేశ్వర్ రెడ్డి,సర్పంచ్ నారాయణ,జూనియర్ న్యాయవాదులు,ఆత్మీయ స్నేహితులు మరియు టి.టి.ఆర్ అసోసియేట్ సభ్యులు ఈ వివాహ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులైన పెండ్లి కుమారుడు విష్ణువర్ధన్ రెడ్డి,పెళ్లి కుమార్తె లీలావతి గార్లను అక్షింతలతో ఆశీర్వదించి దీవించారు.

# మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రాములు కు వీడ్కోలు నూతన ఎంపీడీవో అరుణ రెడ్డికి స్వాగతం పలుకుతూ

-ముఖ్య అతిథిగా ఎంపీపీ ధమ్మగౌని రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో ఇరువురికి ఘనంగా సన్మానం




పటాన్చెరు ఫిబ్రవరి 21 (జనవాహిని న్యూస్ ప్రతినిధి (శ్రీనివాస్) సంగారెడ్డి జిల్లా జిన్నారం మండల కేంద్రంలో ఈరోజు ఇటీవల జిన్నారం మండలం ఎంపీడీవో రాములు జిన్నారం మండలం నుండి బదిలీ అయ్యి వికారాబాద్ లో విధులు నిర్వహిస్తున్నారు. ఆయన బదిలీ అయిన సందర్భంగా మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది వీడ్కోలు సమావేశాన్ని ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల ఎంపీపీ రవీందర్ గౌడ్ హాజరయ్యారు వారు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా ఎంపీడీవో చేసిన సేవలను గుర్తుచేస్తూ మీలాంటి అధికారిని కోల్పోతున్నందుకు మేము ఎంతో బాధ పడుతున్నాం అని తెలిపారు. అలాగే నూతన ఎంపీడీవో అరుణ రెడ్డి కి స్వాగతం తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ జనాభాయి జిన్నారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దాసరి శ్రీకాంత్ రెడ్డి జిన్నారం మండల కాంగ్రెస్ అధ్యక్షులు వడ్డే కృష్ణ వివిధ గ్రామాల పంచాయతీ సెక్రటరీలు మరియు మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# సినిమా వార్తలు






## పేరెంట్స్‌గా ప్రమోషన్ పొందిన నిఖిల్ దంపతులు


### చిన్నారిని ముద్దాడుతున్న ఫోటో షేర్

నిఖిల్, పల్లవి దంపతులు పేరెంట్స్‌గా ప్రమోషన్ పొందారు. నిఖిల్ భార్య పల్లవి పండంటి బాబుకు జన్మనిచ్చారు. ఈ సందర్భంగా నిఖిల్ సంతోషం వ్యక్తం చేస్తూ.. తన కుమారుడిని ముద్దాడుతున్న ఫొటో ఒకటి సోషల్ మాధ్యమాలలో వైరల్ అవుతోంది. ఈ ఫొటో చూసిన నిఖిల్ అభిమానులు, ప్రేక్షకులు నిఖిల్ దంపతులకు శుభాకాంక్షలు చెబుతున్నారు. నిఖిల్ ప్రస్తుతం పాన్ ఇండియా హీరోగా గుర్తింపును పొందిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఆయన చేస్తున్న ప్రాజెక్ట్స్ చాలా వరకు పాన్ ఇండియా సినిమాలే కావడం విశేషం. అలాగే ఇప్పుడున్న యంగ్ హీరోలలో నిఖిల్ ప్రత్యేక స్టార్‌డమ్ సొంతం చేసుకున్నారు. 'కార్తికేయ 2' సినిమాతో ఆయన పాన్ ఇండియా హీరోగా మారారు. ప్రస్తుతం నిఖిల్ 'స్వయంభు' అనే మరో వినూత్న చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు తీవ్రంగా కృషి చేస్తున్నారు. ఇందులో కత్తులు, యుద్ధాలు, గుర్రపు స్వారీ.. ఇలాంటి వన్నీ ఉంటాయనేలా ఆయన సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్న ఫొటోలు, వీడియోలు చూస్తుంటే తెలుస్తోంది. ఈ సినిమాతో పాటు ఆయన మరో రెండు మూడు సినిమాలు కమిటై ఉన్నారు.అంతకుముందు తను తండ్రి కాబోతోన్న విషయాన్ని తన భార్య సీమంతపు ఫొటోని షేర్ చేసి మరీ చెప్పిన నిఖిల్.. ఆ తర్వాత పుట్టబోయే బిడ్డ కోసం డైపర్ క్లాస్‌లు నేర్చుకుంటున్నట్లుగా మరో పిక్‌ని షేర్ చేశారు. దీంతో.. ఎప్పుడెప్పుడు గుడ్ న్యూస్ వస్తుందా అని నిఖిల్ ఫ్యామిలీ అండ్ ఫ్యాన్స్ ఎంతగానో వేచి చూస్తున్నారు. ఆ సంతోషకరమైన సమయం వచ్చేసింది. నిఖిల్, పల్లవి దంపతులు పేరెంట్స్‌గా ప్రమోషన్ పొంది.. మరో నూతన స్టేజ్‌కి చేరుకున్నారు.

## అనుమతిలేకుండా ఎస్పీ గాత్రం వినియోగం

### కీడాకోలా టీమ్‌కు ఎస్పీ చరణ్ నోటీసులు

టాలీవుడ్ లెజెండరీ సింగర్ ఎస్పీ బాలసుబ్రమణ్యం కొడుకు ఎస్పీ చరణ్ తరుణ్ భాస్కర్ సినిమా కీడా కోలా టీమ్‌కు లీగల్ నోటీసులు పంపిన విషయం తెలిసిందే. తన తండ్రి ఎస్పీ బాలసుబ్రమణ్యం వాయిస్‌ను ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాయంతో రీ క్రియేట్ చేసి కీడా కోలా సినిమాలో వాడుకున్నందుకు 'కీడా కోలా' చిత్ర నిర్మాతతో పాటు సంగీత దర్శకుడు వివేక్ సాగర్‌లకు ఎస్పీ చరణ్ నోటీసులు పంపారు. అయితే తాజాగా నష్టపరిహారం విషయమై అల్టిమేటమ్ ఇచ్చినట్లు తెలుస్తుంది. ఈ వివాదంపై ఎస్పీ చరణ్ తరఫు లాయర్ స్పందిస్తూ.. అనుమతి లేకుండా లెజెండరీ సింగర్ ఎస్పీ బాలసుబ్రమణ్యం వాయిస్‌ను వాడుకున్నందుకు గాను కీడా కోలా టీమ్ క్షమాపణ చెప్పడంతో పాటు రూ.కోటి నష్టపరిహారం, రాయల్టీలో షేర్ కూడా ఇవ్వాలని డిమాండ్ చేసినట్లు సమాచారం. దీంతో ఈ వివాదం రోజురోజుకు ముదురుతున్నట్లు తెలుస్తుంది. కాగా దీనిపై దర్శకుడు తరుణ్ భాస్కర్ స్పందించాల్సి ఉంది. పెళ్లి చూపులు ఫేమ్ తరుణ్ భాస్కర్ స్వీయ దర్శకత్వంతో వచ్చిన చిత్రం 'కీడా కోలా' బ్రహ్మానందం, చైతన్య రావు, రాగ్ మయుర్ ఈ సినిమాలో ప్రధాన పాత్రల్లో నటించారు. సరికొత్త క్రైమ్ కామెడీ కథాంశంతో తెరకెక్కిన ఈ మూవీ దగ్గుబాటి రానా సమర్పణలో నవంబర్ 3న ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి విజయం అందుకుంది. అయితే ఈ సినిమాలోని ఒక సన్నివేశంలో ఎస్పీ బాలు గొంతుని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా పాడించారు. ఇక అనుమతి లేకుండా ఎస్పీ వాయిస్ వాడుకున్నందుకు గాను 'కీడా కోలా' చిత్ర నిర్మాతతో పాటు సంగీత దర్శకుడు వివేక్ సాగర్‌లకు ఎస్పీ చరణ్ నోటీసులు పంపారు.



## విరుష్క దంపతుల కుమారుడు అకాయ్

### ఆశీర్వాదం కావాలంటూ కోహ్లీ పోస్ట్

సామాజిక మాధ్యమాల్లో 'అకాయ్' అనే ఈ పేరు వైరల్ అవుతోంది. ఇది ఎవరి పేరో కాదు, ప్రముఖ క్రికెట్ ఆటగాడు విరాట్ కోహ్లి, బాలీవుడ్ నటి అనుష్క శర్మ దంపతులకు పుట్టిన కుమారుడి పేరు 'అకాయ్' అని పేరు పెట్టారు. వారిద్దరికీ ఇది రెండవ సంతానం, ఇంతకు ముందు వారికీ ఒక పాప, ఆమె పేరు వామిక. తమకి ఫిబ్రవరి 15న బాబు పుట్టాడని, అతనికి అకాయ్ అని పేరు పెట్టామని, ఆ బాబుకి అందరి ఆశీర్వాదాలు కావాలని సామాజిక మాధ్యమం ద్వారా వారిద్దరూ చెప్పారు. అయితే తమ ప్రైవేట్ లైఫ్ కి ఎవరూ భంగం కలిగించకూడదు అని కూడా ఈ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ఇంతకీ అకాయ్ అంటే అర్థం ఏమిటి అనేది చాలామందికి కలిగే ప్రశ్న. ఎవరికీ వారు ఆ పదానికి అర్థం ఏమిటనేది వెతుకుతూనే వున్నారు. కొందరు అకాయ్ అంటే శరీరంలేనివాడు అని అర్థం వస్తుందని అంటున్నారు. అలాగే టర్కీ భాషలో 'అకాయ్' అంటే ప్రకాశించే చంద్రుడు అని కూడా అర్థం ఉందని అంటున్నారు. అందుకే తమ కుమారుడికి ఈ పేరు పెట్టారని కూడా కొందరి చర్చ. ఇక సంస్కృతంలో ఈ 'అకాయ్' అంటే అమరుడు, చిరంజీవి అని కూడా అర్థం వుంది అని అంటున్నారు. అకాయ్ అంటే అపరిమిత శక్తి అని కూడా ఒక అర్థం వుంది అంటున్నారు. అలాగే అకాయ్ పేరులో అనుష్కలోని 'అ', కోహ్లి నుంచి 'క' తీసుకున్నారు అని కూడా ఒక వాదన వినిపిస్తోంది. అయితే 2021లో వీరికి పుట్టిన పాపకి వామిక అని పేరు పెట్టారు, ఆ పేరుకి అర్థం దుర్గామాత అని. ఇప్పుడు 2024లో అకాయ్ పుట్టాడు, అర్థం అందరూ వెతుకుతున్నారు. కానీ ఈ పేరు తామెందుకు పెట్టామో వారే తరువాత వివరణ ఇస్తారేమో చూడాలి. అనుష్క, విరాట్ ల వివాహం 2017లో జరిగింది.